క్లుప్తంగా

మినీ గోకులాల పరిశీలన



నందిగాంలో మినీ గోకులాన్ని పరిశీలిస్తున్న అధికారులు

నందిగాం: మండలంలో నిర్మాణంలో ఉన్న మినీ గోకులాలను ఎంపీడీవో శివప్రసాద్ మంగళవారం పరిశీలించారు. గత ప్రభుత్వ హయాంలో వీటిని నిర్మించినప్పటికీ బిల్లులు చెల్లించలేదు. వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం ఉపాధిహామీ పథకం ద్వారా ఇటీవల బిల్లులు చెల్లించింది. దీనిలో భాగంగా నందిగాంలో వివిధ దశల్లో ఉన్న గోకులాలను ఏపీఓ నాగరాజు, ఈసీ ప్రకాష్, టీఏ తవిటయ్యలతో కలిసి పరిశీలించారు. నిర్మాణం చేపట్టిన వాటికి బిల్లులు చెల్లిస్తామన్నారు.

వినాయక విద్యానికేతన్‌లో యోగా వేడుకలు



యోగా ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరిస్తున్న సంజీవ్‌రెడ్డి

ఇచ్ఛాపురం: మున్సిపాలిటీ పరిధి రత్తకన్న గ్రామంలోని శ్రీవినాయక విద్యానికేతన్‌లో ముందస్తుగా యోగా దినోత్సవాన్ని మంగళవారం నిర్వహించారుస. స్థానిక పతంజలి యోగా సమితి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులతో ధ్యానం, ప్రాణాయామం, ఆసనాలు చేయించి వాటి ప్రాముఖ్యతను వివరించారు. నిత్యం యోగా చేయడం వల్ల సంపూర్ణ ఆరోగ్యాన్ని సాధించవచ్చునని యోగా సమితి అధ్యక్షుడు సంజయ్‌రెడ్డి అన్నారు. కార్యక్రమంలో 19వ వార్డు కౌన్సిలర్ చిడిపోతు జగన్నాయకులు, పాఠశాల హెచ్‌ఎం కోకిల, కృష్ణమూర్తి, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

ఎంఈవో-2కు అభినందనలు

కాశీబుగ్గ: పలాస ఎంఈవో-2గా చెరుకుపల్లి సత్యం నియమితులయ్యారు. ఈయన మందస జెడ్పీ హైస్కూల్‌లో పని చేస్తూ పదోన్నతిపై ఎంఈవో-2గా బాధ్యతలు చేపట్టారు. ఈయన్ని విద్యాశాఖ సిబ్బంది మంగళవారం కలిసి పుష్పగుచ్ఛాలతో అభినందించారు. ఎంఈవో-1 సీహెచ్ శ్రీనివాసరావు, సీఆర్పీలు పోతనపల్లి బాలరాజు, ఉర్నాన అప్పలరాజు, పులారి శేషగిరి, కుంజు దుర్యోధన, డీఈవో శివకుమార్, ఐఈఆర్‌టీ రవి శ్రీనివాస్, పార్ట్‌టైం ఇన్‌స్ట్రక్టర్ పాలవలస శేఖర్ ఉన్నారు.

ఎంఈవో-2గా విశ్వప్రతాప్

కోటబొమ్మాళి: ఎంఈవో-2గా లకినాన విశ్వప్రతాప్ నియమితులయ్యారు. స్థానిక మండల విద్యాశాఖాధికారి కార్యాలయంలో మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన్ని కోటబొమ్మాళి ఏపీటీఎఫ్ మండల అధ్యక్షుడు చల్ల కేశవరావు, ఉపాధ్యక్షుడు ఎనపల మురళీధర్, కార్యదర్శి హనుమంతు శివప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలువలతో సత్కరించి అభినందించారు.

విద్యుత్ చార్జీలపై చర్చ

కాశీబుగ్గ: విద్యుత్ చార్జీలను నియంత్రించాలని అఖిలపక్ష నాయకులు కోరారు. పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ డిగ్రీ కళాశాల రోడ్డులో ఉన్న ఓ ప్రైవేటు భవనంలో అఖిలపక్ష నాయకులు మంగళవారం సమావేశమై విద్యుత్ చార్జీలపై సమీక్షించారు. సమావేశంలో అఖిలపయ నాయకులు చాపర సుందరలాల్, కోనారి మోహనరావు, తామాడ సన్యాసిరావు, శ్యాం, వజ్జ బాబూరావు, దువ్వాడ జీవితేశ్వరరావు, బోనెల గోపాలరావు, సంతోష్ పండా, లండ వెంకటరావు, నెయ్యిల గణపతి, బమ్మిడి ఆనందరావు, తంగుడు వీర్రాజు, కుత్తుం దుష్యంత్ పాల్గొన్నారు.

బొడ్డేపల్లి శతజయంతి ఉత్సవాలకు ఆహ్వానం

ఇచ్ఛాపురం రూరల్: పార్లమెంట్ మాజీ సభ్యుడు, స్వర్గీయ బొడ్డేపల్లి రాజగోపాలరావు శత జయంతి ఉత్సవాలకు హాజరు కావాల్సిందిగా మండల వైఎస్సార్‌సీపీ నాయకులను కమిటీ సభ్యులు ఆహ్వానించారు. ఈ మేరకు మంగళవారం ఆహ్వాన కమిటీ సభ్యులు ఎంపీపీ కార్యాలయంలో పార్టీ నాయకులను కలిసి ఆహ్వాన పత్రికలను అందజేశారు. ఆదివారం ఉదయం శ్రీకాకుళంలో జరగనున్న కార్యక్రమంలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

అమ్మవారికి చల్లదనం

కాశీబుగ్గ: స్థానిక రైల్వే కాలనీ మెడికల్ లైన్‌లో ఉన్న పాతపట్నం అమ్మవారికి మగళవారం భక్తులు చల్లదనం ఉత్సవాన్ని నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిధి, కౌన్సిలర్ గుజ్జు జోగారావు, పుట్టా లోకనాథం, అప్పో, యువసేన సభ్యుల ఆధ్వర్యంలో ఉత్సవం జరిగింది. అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులపై సమీక్ష

కాశీబుగ్గ: పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘంలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులపై ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ సుగుణాకర్ మంగళవారం సమీక్షించారు. 31 వార్డుల పరిధిలో జరుగుతున్న, జరిగిన, జరగాల్సిన పనులపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఉద్యోగులకు, అధికారులకు పలు సూచనలు, సలహాలు అందించారు. జరుగుతున్న పనులను పరిశీలించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నాగేంద్రకుమార్, మున్సిపల్ డీఈఈ బి.హరి, మున్సిపల్ ఏఈ బీర అవినాష్, కృష్ణారావు ఉన్నారు.

బీసీల సంక్షేమానికి పెద్దపీట

- జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ



మాట్లాడుతున్న జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ. చిత్రంలో ఎమ్మెల్సీ నర్తు రామారావు, సమన్వయకర్త సాయిరాజ్ తదితరులు

సోంపేట: బీసీల సంక్షేమానికి వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. వెనుకబడిన వర్గాల సంక్షేమంతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమన్నారు. నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు చెందిన వెనుకబడిన తరగతుల ప్రతినిధులతో వైఎస్సార్‌సీపీ ఇచ్ఛాపురం నియోజకవర్గ సమన్వయకర్త పిరియా సాయిరాజ్ ఆధ్వర్యంలో సోంపేట పట్టణంలో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గత ప్రభుత్వం వివక్ష పాలన సాగించేదని, జన్మభూమి కమిటీలు ప్రజలను ఇబ్బందులకు గురిచేసేవన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం వలంటీర్ వ్యవస్థను తీసుకువచ్చి నేరుగా ప్రజల ఖాతాల్లో సంక్షేమ పథకాల నగదు జమ చేస్తున్నట్టు వివరించారు. బీసీల సంక్షేమంతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతోందనే భావనతో రాష్ట్రంలోని అర్హులైన బీసీల ఖాతాల్లో ప్రభుత్వ పథకాల ద్వారా రూ. 1.48 లక్షల కోట్లు నగదు జమ చేసినట్టు వివరించారు. గత ప్రభుత్వం ఐదేళ్లలో వెచ్చించిన దానికంటే ఇది పదిరెట్లు అదనమన్నారు. ఎమ్మెల్సీ నర్తు రామారావు, నియోజకవర్గ సమన్వయకర్త పిరియా సాయిరాజ్ మాట్లాడుతూ.. గత టీడీపీ ప్రభుత్వ పాలనలో బీసీలు అన్ని రంగాల్లో వెనుకబాటుకు గురయ్యారన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వంలో..ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో బీసీలను గుర్తించి సంక్షేమ పథకాలను అందజేయడంతోపాటు రాజకీయంగా ప్రాధాన్యం ఇవ్వడం జరిగిందన్నారు. ప్రస్తుతం బీసీలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారంటే దీనికి సీఎం జగనే కారణమన్నారు. వెనుకబడిన తరగతుల ప్రజలంతా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి అండగా ఉండాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సోంపేట, కంచిలి ఎంపీపీలు డాక్టర్ నిమ్మన దాస్, పైల దేవదాస్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ బతకల మోహనరావు, కవిటి, సోంపేట మండల పార్టీ అధ్యక్షులు కడియాల ప్రకాష్, తడక జోగారావు, నాయకులు కారంగి మోహనరావు, ఇప్పిలి కృష్ణారావు, ఉప్పాడ రాజారెడ్డి, పిలక సంతు, గుమ్మడి రాందాస్, పీఎం తిలక్, నర్తు బుజ్జి పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన



పనులకు శంకుస్థాపన చేస్తున్న రాజలక్ష్మి

ఇచ్ఛాపురం: మున్సిపాలిటీ 13వ వార్డు బెల్లుపడలో రూ. మూడు లక్షలతో చేపట్టనున్న రోడ్డు నిర్మాణ పనులకు మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి మంగళవారం శంకుస్థాపన చేసారు. గడప గడపకు కార్యక్రమంలో భాగంగా ఈ ప్రాంతంలో పర్యటించిన సమయంలో రోడ్డులేదని స్థానికులు చైర్‌పర్సన్, అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. దీంతో నిధులు మంజూరు చేసి పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్.రమేష్, ప్రచారవిభాగ జిల్లా అధ్యక్షుడు తాడి ఆదిరెడ్డి, వార్డు కౌన్సిలర్లు నీలాపు లక్ష్మి, పి.మధుమూర్తి, పి.జేశ్వరరావు, కోఆప్షన్ సభ్యుడు సాలిన ఢిల్లి, వైఎస్సార్‌సీపీ నాయకులు పిలక సంతు, బి.త్రినాథ్, విజయ్‌భాస్కర్‌రెడ్డి, నీలాపు ఢిల్లి, ప్రకాశరావు పట్నాయక్ పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ నర్తును కలిసిన ఏపీటీఎఫ్ ప్రతినిధులు



ఎమ్మెల్సీ రామారావును సత్కరిస్తున్న సంఘ ప్రతినిధులు

కవిటి/కంచిలి: స్థానిక సంస్థల ఎమ్మెల్సీ నర్తు రామారావును ఇచ్ఛాపురం నియోజకవర్గ ఏపీటీఎఫ్-257 ప్రతినిధులు కవిటి మండలం కొత్తపుట్టుగలోని తన నివాసంలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సమస్యల్ని ఆయన వద్ద ప్రస్తావించారు. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపడతానని ఎమ్మెల్సీ నర్తు హామీ ఇచ్చినట్టు సంఘ ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీని దుశ్శాలువతో సత్కరించారు. కార్యక్రమంలో ఏపీటీఎఫ్-257 బాధ్యులు చాణిక్య నయన్‌కుమార్, సంతోష్‌కుమార్, తిరుపతిరావు, షణ్ముఖరావు, ఈశ్వరరావు, ముకుంద, జనార్దన పాణిగ్రాహి, సోమేశ్వరరావు, కామరాజు ఉన్నారు.

కౌలు రైతులకు ఒప్పంద పత్రాలు



సమావేశంలో పాల్గొన్న కౌలు రైతులు

ఇచ్ఛాపురం రూరల్: కౌలు రైతులకు సాగుహక్కు పత్రాలు జారీ చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మండల వ్యవసాయాధికారి పిరియా శ్రీదేవి అన్నారు. లొద్దపుట్టి రైతు భరోసా కేంద్రంలో భూయజమానులు, కౌలు రైతులతో మంగళవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. హక్కు పత్రం అనేది భూ యజమానికి.. సాగుదారునికి మధ్య అంగీకార పత్రమేనని, దీని కాల పరిమితి 11 నెలలు మాత్రమేనని వివరించారు. సమావేశంలో వ్యవసాయ సహాయకుడు ఎస్.మల్లేశ్వరరావు, ఆశి తులసీరెడ్డి, పి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సర్పంచ్ సుమన్‌కు పరామర్శ



సుమన్‌ను పరామర్శిస్తున్న ఎమ్మెల్సీ రామారావు తదితరులు

కంచిలి: టీడీపీ నాయకుల దాడిలో గాయాలపాలైన పెద్దశ్రీరాంపురం సర్పంచ్ బల్లెడ సుమన్‌ను ఎమ్మెల్సీ నర్తు రామారావు మంగళవారం పరామర్శించారు. అండగా ఉంటామని, ధైర్యంగా ఉండాలన్నారు. పరామర్శలో వైఎస్సార్‌సీపీ నాయకులు కడియాల ప్రకాశ్, యారడి ఆనందరావు, దుర్గాసి ధర్మారావు, కొణపల సురేష్, గొనప సీతారాం, తలగాన తిరుపతి, తాండ్ర సురేష్ ఉన్నారు.

జగనన్న సురక్షపై సమీక్ష



మాట్లాడుతున్న ఐ.వి.రమణ

కోటబొమ్మాళి: జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహణపై స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో టెక్కలి డీఎల్‌పీవో ఐ.వి.రమణ పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్, వెల్ఫేర్ అసిస్టెంట్లతో శుక్రవారం సమీక్షించారు. వచ్చేనెల ఒకటో తేదీ నుంచి ప్రారంభంకానున్న ఈ కార్యక్రమానికి సచివాలయ సిబ్బంది సిద్ధంగా ఉండాలన్నారు. ఎంపీడీవో కె.ఫణీంద్రకుమార్, ఏవో ఎస్.రాజేశ్వరమ్మ, ఈవోపీఆర్డీ తులా రాజారావు పాల్గొన్నారు.

కదిలిన జగన్నాథ రథ చక్రాలు



పలాసలో స్వామివారి రథయాత్ర సాగుతున్న దృశ్యం (ఇన్‌సెట్లో) కవిటి: ఊరేగుతున్న జగన్నాథస్వామి

జగన్నాథస్వామి రథ చక్రాలు జనం చెంతకు వచ్చాయి. దీంతో స్వామివారి దర్శనానికి భక్తజనం పోటెత్తారు. రథయాత్ర నేపథ్యంలో పలు ప్రాంతాల్లో మంగళవారం ఆధ్యాత్మిక శోభ నెలకొంది. బలభద్ర..సుభద్ర సమేత జగన్నాథ స్వామి దర్శనానికి భక్తులు బారులుదీరారు. రథాన్ని లాగేందుకు పోటీపడ్డారు. పలుచోట్ల తొలిదశమి పర్వదినం సందర్భంగా స్వామివారి రథోత్సవాన్ని నేత్రోత్సవంగా నిర్వహించారు. వేకువజాము నుంచే పెద్దసంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. కళాకారులతో భజన కాలక్షేపాన్ని ఏర్పాటు చేశారు. జైజగన్నాథ్ నినాదాలు మిన్నంటాయి. పలువురు ప్రముఖులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. - సాక్షి నెట్‌వర్క్



సోంపేట: బారువ రథయాత్రలో పాల్గొన్న భక్తులు



ఇచ్ఛాపురం : జగన్నాథస్వామికి పూజలు చేస్తున్న పిరియా సాయిరాజ్, విజయ దంపతులు



మందస పురవీధుల్లో ఊరేగుతున్న బలభద్ర, సుభద్ర సమేత జగన్నాథుడు



టెక్కలి రూరల్: స్వామివారికి పూజలు చేస్తున్న ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్



ఇచ్ఛాపురం రూరల్: ఈదుపురంలో రథయాత్ర



కంచిలి : మఠం కంచిలిలో జగన్నాథ రథయాత్రలో పాల్గొన్న భక్తజనులు

పకడ్బందీగా భూ రక్షణ పథకం అమలు

- డీఎల్‌పీవో ఐ.వి.రమణ



మాట్లాడుతున్న ఐ.వి.రమణ

కంచిలి: జగనన్న శాశ్వత భూహక్కు, భూ రక్ష పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలని టెక్కలి డీఎల్‌పీవో ఐ.వి.రమణ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఇచ్ఛాపురం నియోజకవర్గం పరిధిలోని నాలుగు మండలాల పంచాయతీ కార్యదర్శులు, గ్రామ రెవెన్యూ అధికారులు, సర్వేయర్లతో ఈ విషయమై శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ ప్రక్రియపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు. సోంపేట మండలంలో తొమ్మిది రెవెన్యూ గ్రామాలు, కవిటిలో ఏడు, ఇచ్ఛాపురంలో పది, కంచిలి మండలంలో 15 రెవెన్యూ గ్రామాల్లో ఈ పథకాన్ని ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. సమావేశంలో ఎంపీడీవో సీహెచ్ శ్రీనివాసరెడ్డి, సోంపేట, కవిటి ఈవో పీఆర్డీలు వాసుదేవరావు, శివాజీ పాణిగ్రాహి, కంచిలి ఎఫ్ఏసీ ఈఓ పీఆర్‌అండ్‌ఆర్‌డీ ఇ.రాంబాబు పాల్గొన్నారు.

సక్రమంగా 'జగనన్న గోరుముద్ద'

- డిప్యూటీ ఈవో పగడాలమ్మ



విద్యార్థుల జ్ఞానాన్ని పరిశీలిస్తున్న పగడాలమ్మ

టెక్కలి రూరల్: జగనన్న గోరుముద్ద పథకాన్ని సక్రమంగా అమలు చేయాలని టెక్కలి డిప్యూటీ ఈవో గార పగడాలమ్మ అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే ప్రతి విద్యార్థి మానసిక, శారీరక ఎదుగుదలకు పౌష్టికాహారం అవసరమన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న గోరుముద్ద పథకంలో మార్పులు చేసి పకడ్బందీగా అమలు చేస్తున్నారన్నారు. ప్రతి విద్యార్థికి సగ్రమంగా భోజనం అందేలా ఉపాధ్యాయులు చూడాలన్నారు. మండలంలోని నర్సింగపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అమలవుతున్న జగనన్న గోరుముద్ద పథకంలో భాగంగా రాగిజావ పంపిణీని మంగళవారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మధ్యాహ్నభోజన పథకం కార్మికులతో ఆమె మాట్లాడారు. రుచికరమైనా ఆహారం వండి పిల్లలకు వడ్డించాలన్నారు. జగనన్న విద్యా కానుక కిట్లు పంపిణీ ఏ మేరకు చేపట్టారో ప్రధానోపాధ్యాయుడు సోమేశ్వరరావుని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులందరూ వీటిని వినియోగించేలా ఉపాధ్యాయులు దృష్టిసారించాలన్నారు. అనంతరం పిల్లల విజ్ఞానాన్ని పరిశీలించారు. మండల విద్యాశాఖాధికారి దాసరి నాగభూషణం ఉపాధ్యాయులు ఐ.చిన్నవాడు, ప్రమీళ, డి.పాపారావు, మల్లీశ్వరి ఉన్నారు.

వరి విత్తనాలు పంపిణీ



కంచిలి: విత్తనాలను పంపిణీ చేస్తున్న దృశ్యం

కంచిలి: వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న వ్యవసాయ రాయితీలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని స్థానిక ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి అన్నారు. మఠం సరియాపల్లి గ్రామ సచివాలయం ఆవరణలో మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వరి విత్తనాలు పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం చేపట్టారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు ఇప్పిలి లోలాక్షి, మండల వ్యవసాయాధికారి బి.ధనుంజయ, స్థానిక సర్పంచ్, మండల జేసీఎస్ కన్వీనర్ కొణపల సురేష్, ఎంపీటీసీ సభ్యుడు బుడ్డెపు విశ్వనాథం, మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు లడ్డుకేశవపాత్రో, పార్టీ నాయకుడు ఇప్పిలి కృష్ణారావు పాల్గొన్నారు.

మందస: మందసలోని రైతు భరోసా కేందంలో సర్పంచ్ చెరుకుపల్లి యల్లమ్మ, ఎంపీటీసీ సభ్యుడు కంచిబెహరా విత్తనాలను రైతులకు అందజేశారు. సాంబ, స్వర్ణ, 1061, 1064, ఆర్‌జీఎల్-2537 విత్తనాలు అందుబాటులో ఉన్నట్టు ఆర్‌బీకే సిబ్బంది చెప్పారు. కార్యక్రమంలో వీఏఏ గున్న ప్రవల్లిక, ఫీల్డ్ అసిస్టెంట్ తురక గణపతి, వైఎస్సార్‌సీపీ నాయకుడు సీహెచ్ లక్ష్మణమూర్తి, సంతోష్ పాల్గొన్నారు.

పలాస: పలాస వ్యవసాయ శాఖా కార్యాలయంలో రైతులకు విత్తనాల పంపిణీ జరిగింది. కార్యక్రమంలో అగ్రికల్చర్ బోర్డ్ అడ్వయిజర్ చైర్మన్ గొర్లె వేణుగోపాల్, పీఏసీఎస్ అధ్యక్షుడు పైల వెంకటరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు ఉంగ సాయి, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు కొర్ల శివకృష్ణ, సచివాలయ కన్వీనర్ దువ్వాడ రవి, ఏవో పోలారావు ఉన్నారు.

త్వరితగతిన పైపులైన్ మరమ్మతులు



పైపులైన్ పనులను పరిశీలిస్తున్న రాజలక్ష్మి తదితరులు

ఇచ్ఛాపురం: మరమ్మతులకు గురైన పైపులైన్ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి ఇంజినీరింగ్ సిబ్బందికి సూచించారు. పట్టణ చివర్లో గ్రానైట్ లారీ కారణంగా బహుదానది వంతెన ఇటీవల కూలిపోయింది. గ్రానైట్ రాయిని తొలగించే ప్రక్రియలో ఆయా ప్రాంతంలో పట్టణ ప్రజలకు మంచినీటిని సరఫరా చేసే పైపులైన్ పాడైంది. వీటికి మంగళవారం మరమ్మతులు చేపట్టారు. ఈ పనులను చైర్‌పర్సన్ రాజలక్ష్మి మున్సిపల్ కమిషనర్ రమేష్‌తో కలసి పరిశీలించారు. త్వరగా పనులు పూర్తిచేసి నీటి సరఫరాకు ఎటువంటి ఆంతరాయం లేకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో నాయకులు తాడి ఆదిరెడ్డి, పి.మధుమూర్తి, తేజేశ్వరరావు, లక్ష్మి, సాలిన ఢిల్లి, ప్రకాశరావు పట్నాయక్, నీలాపు ఢిల్లి, లోకేశ్వరరావు ఉన్నారు.

అవయవదాత జ్ఞాపకార్థం పురస్కారాలు



కిరణ్‌చంద్ తల్లిదండ్రులకు జ్ఞాపికను అందజేస్తున్న సీడాప్ చైర్మన్ శ్యాంప్రసాద్‌రెడ్డి

సోంపేట: సోంపేట పట్టణానికి చెందిన అవయవదాత ఎం.కిరణ్‌చంద్ జ్ఞాపకార్థం నియోజకవర్గంలో పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు సీడాప్ చైర్మన్ సాడి శ్యాంప్రసాద్‌రెడ్డి పురస్కారాలు ప్రదానం చేశారు. కిరణ్‌చంద్ చదివిన రవీంద్రభారతి పాఠశాలలో మంగళవారం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులకు ఐదువేల రూపాయలతోపాటు జ్ఞాపికను అందజేశారు. కుమారుడు కిరణ్‌చంద్ అవయవాలను దానం చేయడానికి ముందుకొచ్చిన తల్లిదండ్రులను అభినందించి సత్కరించి జ్ఞాపికను బహూకరించారు. ఎంపీపీ నిమ్మన దాస్, మండల కమిటీ అధ్యక్షులు తడక జోగారావు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

జీడికి గిట్టుబాటు ధర ప్రకటించాలి



అల్లూరి విగ్రహం వద్ద సమావేశమైన జీడిరైతులు

కాశీబుగ్గ: జీడి పిక్కలకు మద్దతు ధర ప్రకటించాలని రైతులు కోరారు. సీజన్ మరికొద్ది రోజుల్లో ముగియనున్న నేపథ్యంలో మంత్రి సీదిరి అప్పలరాజు జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మాకన్నపల్లి గ్రామంలోని అల్లూరి సీతారామరాజు విగ్రహం వద్ద మంగళవారం రైతులు సమావేశమయ్యారు. వ్యాపారస్తులతో రైతులను సమన్వయ పరిచి వెంటనే జీడిపిక్కలు కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని ప్రగతి శీల మహిళా సంఘం జిల్లా కార్యదర్శి పి.కుసుమ విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జీడి రైతుల సంఘం కన్వీనర్ తెప్పల అజయ్‌కుమార్, మహిళా సంఘం నాయకురాలు కుత్తుం హేమావతి, కుత్తుం జానకమ్మ, మల్లెన ఇందిరమ్మ, గేదెల సీత, రైతుకూలి సంఘం నాయకుడు గోరకల బాలకృష్ణ ఉన్నారు.

గ్రామాలు అభివృద్ధి

సోంపేట: వైఎస్సార్ కాంగ్రెస్ పాలనలో గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్ అన్నారు. సోంపేట పట్టణంలోని బనిశెట్టి వీధిలో సీసీ రహదారి నిర్మాణానికి మంగళవారం భూమి పూజ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ నగిరి ప్రభావతి, ఉప సర్పంచ్ మల్లా వెంకటరమణ, ఎంపీటీసీ సభ్యుడు పాడుగు కామేష్ పాల్గొన్నారు.